


# వార్త మిర్రర్


తెలుగు దినపత్రిక

శనివారం,
ఫిబ్రవరి 14, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవా..

- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం
- 116 మున్సిపాలిటీలకు గాను 66 కైవసం చేసుకున్న అధికార పార్టీ
- 13 మున్సిపాలిటీలతో రెండో స్థానంలో బీఆర్ఎస్
- 37 చోట్ల హంగ్.. చైర్మన్ ఎన్నికల్లో స్వతంత్రులదే కీలకపాత్ర
- ప్రధాన కార్పొరేషన్లలోనూ కొనసాగిన కాంగ్రెస్ ఆధిపత్యం

### మున్సిపల్ ఎన్నికల్లో విజయంపై ప్రియాంక గాంధీ అభినందన

- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే ప్రజలు పట్టం కట్టారన్న ముఖ్యమంత్రి
- ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనమన్న మల్లు భట్టివిక్రమార్క



2లో



## వాకౌట్ చేయటం మాకేం ఫ్యాషన్ కాదు..

- టీడీపీలో మార్పు వస్తుందనే ప్రయత్నం!
- మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్
- వాకౌట్ చేయటం మాకేం ఫ్యాషన్ కాదు
- టీడీపీలో మార్పు వస్తుందనే మా ప్రయత్నం

2లో



### కాంగ్రెస్‌పై వ్యతిరేకతకు స్పష్టమైన సంకేతం

- మున్సిపల్ ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అన్ని ప్రయత్నాలు చేసినా ప్రజల మనసు గెలవలేకపోయారు
- పట్టణాల్లో కూడా బీఆర్ఎస్‌నే ప్రధాన ప్రత్యామ్నాయంగా ఓటర్లు నిలబెట్టారు

2లో

## 20 నెలల్లో ఎంతో చేశాం



- జగన్ విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది
- పీపీపీ విధానంతో సంపద సృష్టి
- ముఖ్యమంత్రే చట్ట వ్యతిరేకంగా చేస్తే ఎవరికి చెప్పుకోవాలి?
- తాడేపల్లి ప్యాలెస్ సమీపాన హెలిప్యాడ్ కోసం భూమి అడిగారు
- ఇవ్వలేదని 22ఏలో పెట్టేశారు
- ఆ హెలిప్యాడ్, అప్రోచ్ రోడ్డుకు రూ.33 లక్షల ప్రజాధనం ఖర్చు
- ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం వాటిని ఈ ఏడాదే ప్రక్షాళన చేస్తాం

అమరావతి: కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 నెలల్లో ఎంతో చేశామని, సంక్షేమం–అభివృద్ధి సమతూకంగా సుపరిపాలన ప్రజలకు అందుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఆయన ప్రసంగించారు. జగన్ పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందన్నారు. ఆ విధ్వంసంపై అధికారంలోకి వస్తూనే 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని చెప్పారు. రాష్ట్రంలో పీపీపీ విధానంతో

- మిగతా 2వ పేజీలో



# సేవా తీర్థ్’లోకి మోదీ

- ప్రధానమంత్రి కార్యాలయ నూతన భవనం ప్రారంభం
- కర్తవ్య భవన్1, 2లను ప్రారంభించిన ప్రధాని మోదీ
- రూ. 100 ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంప్ విడుదల
- కొత్త కార్యాలయంలో తొలి రోజు పలు సంక్షేమ పథకాలకు శ్రీకారం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయ చిరునామా మారిపోయింది. బ్రిటిష్ కాలం నాటి సౌత్ బ్లాక్ నుంచి కొత్త కార్యాలయం ‘సేవా తీర్థ్’లోకి ప్రధాని నరేంద్ర మోదీ అడుగుపెట్టారు. ఢిల్లీని దేశ ఆధునిక రాజధానిగా మార్చి 95 ఏళ్లయిన సందర్భంగా ప్రధానమంత్రి కార్యాలయ(పీఎంఓ) నూతన భవనం సేవా తీర్థ్‌ను ప్రధాని మోదీ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.

- మిగతా 2వ పేజీలో



## గతంలో జరిగిన తప్పులు పునరావృతం కారాదు.

- దేవాలయాల పరిరక్షణపై పవన్ కీలక వ్యాఖ్యలు..
- పాలక మండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవు..
- గత పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తిరుమలలో అపచారాలు జరిగేవి కాదు..
- రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాలి..
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

2లో

## లోకేశ్ ఇంట కూటమి నేతల సందడి..

- మంత్రి లోకేశ్ సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం
- చిత్తూరు, అనకాపల్లి కూటమి నేతలకు ఆత్మీయ విందు
- కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు
- వినతుల పురోగతిపై ప్రజాప్రతినిధులకు నివేదికల అందజేత
- మహిళలకు కానుకగా మంగళగిరి పట్టుచీరలు



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ రాజకీయాల్లో ఒక సరికొత్త, ఆరోగ్యకరమైన సంప్రదాయానికి శ్రీకారం చుట్టడం తెలిసిందే. కూటమిలోని ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో వ్యక్తిగత బంధాన్ని బలోపేతం చేసే దిశగా పార్లమెంటు సెగ్మెంట్ల వారీగా ఆత్మీయ విందు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా నిన్న మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం కూటమి ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో సమావేశం అయిన లోకేశ్... ఇవాళ రాత్రి

- మిగతా 2వ పేజీలో



## ఆ నమ్మకంతోనే బతుకుతున్నా

- డీకే శివకుమార్ సీఎం కావాలని ఆయన మద్దతుదారుల ఆకాంక్ష
- కష్టపడితే ఫలితం తప్పకుండా ఉంటుందని డీకే వ్యాఖ్య
- అధికార మార్పిడిపై హైకమాండ్ పిలుపు గురించి తనకు తెలియదన్న డీకే
- పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ

2లో

## ఆ నమ్మకంతోనే బతుకుతున్నా

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడూ నమ్మకంతోనే జీవిస్తున్నానని, కష్టపడి పనిచేస్తే ఫలితం తప్పకుండా వస్తుందని అన్నారు. "శ్రమ ఎక్కడ ఉంటుందో, అక్కడ ప్రతిఫలం ఉంటుంది. భక్తి ఎక్కడ ఉంటుందో, అక్కడ భగవంతుడు ఉంటాడు," అని ఆయన శుక్రవారం వ్యాఖ్యానించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో, ఆ తర్వాత టిప్టూరులో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఈ విధంగా స్పందించారు. ఢిల్లీ పర్యటన తర్వాత మీలో విశ్వాసం పెరిగిందా అని ప్రశ్నించగా, పై వ్యాఖ్యలనే పునరుద్ఘాటించారు. అధికార మార్పిడిపై చర్చించేందుకు ఫిబ్రవరి 17న మిమ్మల్ని, సీఎం సిద్ధరామయ్యను హైకమాండ్ ఢిల్లీకి పిలిచిందనే వార్తలపై స్పందిస్తూ.. "ఆ విషయం నాకు తెలియదు. కాలమే సమాధానం చెబుతుంది," అని అన్నారు.

## గతంలో జరిగిన తప్పులు పునరావృతం కారాదు.

దేవాలయాల పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పాలక మండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవని, రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలక మండళ్లపై ఉందని పవన్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలోనే ఎన్నో అపచారాలు జరిగాయన్నారు. నాటి పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తప్పులు జరిగేవి కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆలయ పాలక మండళ్లు గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అపచారాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ రోడ్డును వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించారు పవన్ కల్యాణ్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఆలయాలు నాగరికతకు చిహ్నాలు అన్నారు. మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు.. నాకు గిరిప్రదక్షణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటాన్నారు.. శివరాత్రికి రెండు రోజుల ముందు ఈ శ్రీకాళహస్తి గిరి ప్రదక్షణ మార్గాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు పవన్.. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ అంశాన్ని చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాదాయ మంత్రిగా రామనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక ఆలయాల పరిరక్షణను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తున్నాం అన్నారు. నిరాదరణకు గురైన ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని.. భక్తులు కోరుకుంటే ఏజెన్సీలో కూడా ఆలయాలు నిర్మించాలన్న ఆయన గొప్ప సంకల్పానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో విజయంపై ప్రియాంక గాంధీ అభినందన

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన వేళ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీతో భేటీ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ భారీ విజయం సాధించడంపై వారి మధ్య చర్చ జరిగింది. అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దక్కించుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన ప్రియాంక గాంధీ... రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీతో రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గెలుపుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పందించారు. రెండున్నరేళ్ల ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, విశ్వాసం ఆదరణగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా శ్రమించారని ప్రశంసించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవా..

హైదరాబాద్: పురపాలక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొందింది. మొత్తం 66 మున్సిపాలిటీలు, రామగుండం, నల్లగొండ, మంచిర్యాల కార్పొరేషన్లలో విజయకేతనం ఎగురవేసింది. మరో ఐదారు మున్సిపాలిటీలు, మరో కార్పొరేషన్‌ను కూడా దక్కించుకునే దిశగా పావులు కదుపుతోంది. ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలిచింది. ఆ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా 13 పురపాలికల్లో విజయం సాధించింది. బీజేపీ, ఎంఐఎం విషయానికి వస్తే ఏ ఒక్క మున్సిపాలిటీలోనూ పూర్తి స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. అయితే కరీంనగర్ కార్పొరేషన్‌లో మంచి ఫలితాలు సాధించిన కమలం పార్టీ.. పీఠాన్ని సొంతంగా కైవసం చేసుకోవడంలో వెనుకబడింది. ఇక దాదాపు 36 మున్సిపాలిటీలతో పాటు మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడింది. ఎంఐఎం, సీపీఐ, సీపీఎం అభ్యర్థులతో పాటు స్వతంత్రులు పలు వార్డు స్థానాల్లో విజయం సాధించారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌తో తలపడిన సీపీఐ ఆ పార్టీకి దీటుగా విజయాలను సాధించినా మ్యాజిక్ ఫిగర్‌ను మాత్రం దక్కించుకోలేకపోయింది.

## లోకేశ్ ఇంట కూటమి నేతల సందడి..

ఉండవల్లిలోని తన నివాస ప్రాంగణంలో చిత్తూరు, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని కూటమి ప్రజాప్రతినిధులకు, వారి కుటుంబ సభ్యులకు ఆత్మీయ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కుటుంబసభ్యులతో సహా విచ్చేసిన ప్రజాప్రతినిధులకు మంత్రి లోకేశ్ స్వయంగా ఎదురేగి ఆప్యాయంగా స్వాగతం పలికారు. వారి కుటుంబ సభ్యులను పలకరించి, పరిచయం చేసుకున్నారు. స్పీకర్, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే అనే హోదాలకు అతీతంగా అందరూ కుటుంబ సభ్యుల్లా కలిసిపోయారు. సరదా సంభాషణలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ విందు కొనసాగింది. ఈ సమావేశం ఒక పిక్నిక్‌ను తలపించిందని నేతలు ఆనందం వ్యక్తం చేశారు. లోకేశ్ కేవలం ఆతిథ్యానికే పరిమితం కాకుండా, పాలనపైనా తనదైన ముద్ర చూపించారు. ఆయా ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి పనులపై గతంలో ఇచ్చిన వినతుల పురోగతిపై ఒక నివేదికను తయారు చేయించి, వారికి స్వయంగా అందజేశారు.

# నాకు మంత్రి పదవి ఇవ్వకపోతే నేనే ముఖ్యమంత్రి అవుతా.!



### ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవి ఇవ్వండి.. లేకపోతే నేనే లాక్కుంటా!

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వాక్యాలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణకు నేనే రాజు.! నేనే మంత్రి.! నాకు ఎవరు పోటీ కాదు...2029 లో జమిలి ఎన్నికలు రాబోతున్నాయి నేను ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించను నన్ను అన్న వాళ్ళమే నేను అంటున్న 15 ఏళ్లపాటు నేనే సీఎం గా ఉంటా అంటూ... ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పెషల్ డబ్బా కొట్టుకున్న మరునాడే.. మునుగోడులో మరో బాంబు పేల్చిన... ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఏకంగా ముఖ్యమంత్రినే అవుతా... అని సంచలన వాక్యాలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నాకు మంత్రి పదవి కావాలని అడుగుతున్న.. నాకు మంత్రి పదవి హామీ ఉన్నది అని రాజగోపాల్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ఫలితాల రోజున తన మనోగతాన్ని మరోసారి బయటపెట్టారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఆయన మాట్లాడారు రాబోయే రోజుల్లో మీ ఆశీర్వాదంతో తప్పకుండా మంత్రి పదవి వస్తుంది.. మంత్రి కాకపోతే... డైరెక్ట్ ముఖ్యమంత్రి అవుతా.. ఇందులో భయపడేది ఏమీ లేదు, ఇచ్చిన మాటకు కట్టుబడి మంత్రిని చేస్తారా చేయండి లేదంటే... నా టార్గెట్ డైరెక్ట్ ముఖ్యమంత్రి పదవి.. మునుగోడును నీరు చూసుకోండి... తెలంగాణను నేను చూసుకుంటా.. అని కార్యకర్తలతో సంచలన వాక్యాలు చేశారు. నాకు అడుక్కోవడం రాదు... అంటూ హై కమాండ్ కు వార్నింగ్ ఇచ్చినంత పని చేశారు. సమయం వచ్చినప్పుడు తెలంగాణ మీద జెండా ఎగరవేసి చూపిస్తానని ప్రకటించారు. ఇలా రాజగోపాల్ రెడ్డి ప్రసంగం కొనసాగుతున్న సమయంలో"సీఎం"సీఎం"అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మునుగోడు నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలను క్లియర్ మెజార్టీతో గెలిపించుకున్న మంత్రి పదవి ఇవ్వకుంటే ఎట్లానే ధోరణితోనే రాజగోపాల్ రెడ్డి ఈ వాక్యాలు చేసినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు

# నల్లకుంటలో ట్రాఫిక్‌కు క్లియర్ సిగ్నల్

### "ఆపరేషన్ రోప్"తో ఆక్రమణలపై కఠిన చర్యలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 14...నల్లకుంట ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ నివారణకు ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ "ఆపరేషన్ రోప్" విజయవంతంగా ముగిసింది. ఫీవర్ హాస్పిటల్ నుంచి హిందీ మహావిద్యాలయ వరకు రెండు వైపులా ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సీనియర్ అధికారుల ఆదేశాల మేరకు జరిగింది. డీసీపీ అవినాష్ కుమార్, అదనపు డీసీపీ రాములు, ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఉస్మానియా యూనివర్సిటీ ఎస్ హెచ్ ఓ కే. సత్యనారాయణ పర్యవేక్షణలో సిబ్బంది సమిష్టిగా ఈ డ్రైవ్ చేపట్టారు.

**ఆక్రమణల తొలగింపు కేసుల నమోదు..**

రోడ్లపై అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లు, ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేస్తున్న హాకర్లు, అనధికార పార్కింగ్‌లను తొలగించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈ చర్యలతో రహదారులు విశాలంగా మారి, ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది.

**...ప్రజా భద్రతే ప్రధాన లక్ష్యం**

అత్యవసర వాహనాలకు సులభ మార్గం కల్పించేందుకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రహదారులపై ఆక్రమణలు కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**.....ప్రజల సహకారం కోరిన పోలీసులు..**

ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, రహదారులను ఆక్రమించకుండా సహకరించాలని ట్రాఫిక్ అధికారులు విజ్ఞప్తి చేశారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ఇటువంటి ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. నల్లకుంట ప్రాంతంలో " ఆపరేషన్ రోప్ " ద్వారా ట్రాఫిక్‌కు క్లియర్ సిగ్నల్ లభించడంతో స్థానికులు పోలీసుల చర్యలను అభినందించారు.



# సేవా తీర్థ్'లోకి మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఇకపై ఇక్కడి నుంచే ఆయన అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. మోదీ పలువురు కేంద్ర మంత్రులు, అధికారులతో కలిసి సేవా తీర్థ్ కాంప్లెక్స్‌కు చేరుకున్నారు. సేవా తీర్థ్‌తోపాటు కర్తవ్య భవన్1, 2లను ప్రారంభించారు. పీఎంఓలో గణేశుడి విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు. సేవా తీర్థ్ ఫలకాన్ని ఆవిష్కరించారు. ఫలకంపై దేవనాగరి లిపిలో సేవా తీర్థ్ అని లిఖించగా, దాని కింద నాగరిక్ దేవో భవ(పౌరుడే దేవుడు) అని లిఖించారు. సేవా తీర్థ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని రూ.100 ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంప్ సైతం ప్రధానమంత్రి విడుదల చేశారు. కొత్త భవనంలో మోదీ తొలి రోజు అధికారిక విధులు ప్రారంభించారు. మహిళలు, రైతులు, యువతతోపాటు వృద్ధుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి పౌరుడికి జీవన భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన 'పీఎం రాహత్' పథకానికి అనుమతి ఇస్తూ ఫైల్‌కు సంతకం చేశారు. లఖ్‌పతీ దీదీల సంఖ్యను ఆరు కోట్లకు పెంచడానికి మరో ఫైల్‌పై సంతకం పెట్టారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ప్రధాన కార్యదర్శులు పి.కె.మిశ్రా, శక్తికాంత దాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పీఎం రాహత్ పథకం కింద.. ప్రమాదాలకు గురైనవారికి రూ.1.5 లక్షల దాకా నగదు రహిత చికిత్స అందిస్తారు. డబ్బు లేకపోయినా బాధితులకు అత్యవసర చికిత్స తప్పనిసరిగా అందించాలన్నదే ఈ పథకం లక్ష్యమని అధికారులు వెల్లడించారు. మూడు కోట్ల మంది మహిళలను 2027 మార్చి నెల నాటికి లఖ్‌పతీ దీదీలుగా తీర్చిదిద్దాలని మోదీ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఇప్పటికే అది పూర్తయ్యింది. ఒక ఏడాది ముందే మూడు కోట్ల మంది లఖ్‌పతీ దీదీలుగా మారారు. 2029 మార్చి నెల నాటికి మొత్తం ఆరుకోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చాలని ప్రధాని మోదీ తేల్చిచెప్పారు. అధికారులకు




టార్గెట్ విధించారు. మరోవైపు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధిని రూ.2 లక్షల కోట్లకు పెంచారు. ఈ నిధికి గతంలో రూ.లక్ష కోట్లు మాత్రమే కేటాయించారు. ఇప్పుడు రెట్టింపు చేశారు. అలాగే రూ.10,000 కోట్లతో 'స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్(ఎఫ్ఓఎఫ్) 2.0'కు మోదీ అనుమతి మంజూరు చేశారు. ఈ నిధితో నూతన ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం అందించబోతున్నారు. ప్రధానమంత్రి కార్యాలయం( పీఎంఓ) సేవా తీర్థ్‌లో కొలువు దీరగా, కేబినెట్ సెక్రెటేరియట్ ఆఫీసు, జాతీయ భద్రతా మండలి సచివాలయ కార్యాలయంతోపాటు పలు కేంద్ర ప్రభుత్వ శాఖలను కర్తవ్య భవన్1, 2లలోకి తరలిస్తున్నారు. ఢిల్లీలో వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న ఆయా కార్యాలయాలు ఒకేచోట కొలువుదీరబోతున్నాయి. బ్రిటిష్ వలస పాలకుల ఆనవాళ్లను క్రమంగా వదిలించుకొనే కార్యక్రమాన్ని ప్రధాని మోదీ 2014 నుంచే ఆరంభించారు. ఇందులో భాగంగా అత్యాధునిక వసతులతో నూతన పార్లమెంట్ భవనంతోపాటు సేవా తీర్థ్ భవనం నిర్మించారు. రాజ్‌పథ్ పేరును కర్తవ్య పథ్‌గా మార్చారు. బ్రిటిష్ పాలకులు మన మనసును బానిస మనస్తత్వంతో నింపేశారని, దాన్ని తప్పనిసరిగా వదిలించుకోవాలని మోదీ తరచుగా చెబుతున్న సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఇకపై సేవా తీర్థ్‌గా పిలవాలని అధికారులు స్పష్టంచేశారు.



## ఘనంగా మన్సురాబాద్ బచ్పన్ అకాడమిక్ హైట్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

ఎల్బీనగర్ 13 ఫిబ్రవరి మన్సూరాబాద్ బచ్పన్ అకాడమిక్ హైట్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు హరిహర కళాభవనంలో ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్లు కోయిల కొండ శ్రీకాంత్ రెడ్డి, రూపా రెడ్డి, కౌశిక్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు చిన్నతనము నుండే పెద్ద ఆశయాన్ని ఏర్పాటు చేసుకొని రాణించాలని వారు సూచించారు. ప్రస్తుత సమాజంలో చదువుతో పాటు ఆట పాటలు, సంస్కృతిక కార్యక్రమాలు దైనందిన జీవితంలో ఒక భాగంగా మారాయని, ప్రతి విద్యార్థి వాటిని నేర్చుకోవాలని ఇలాంటి విషయాలలో తల్లిదండ్రులు ప్రోత్సాహం ఎంతో అవసరమని వారు ప్రసంగంలో తెలిపారు. అనంతరం విద్యార్థులు , భరతనాట్య మోడ్రన్ డాన్స్ మరియు ఇతిహాస ఘట్టా లను, తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే అనేక నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సాధ్వినియోగం చేసుకోవాలి

### జిల్లా పశువైద్య, పశుసవర్ధక శాఖ అధికారి డా. ప్రకాష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ పశుగాణన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిభిరం నీర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య, పశుసవర్ధక శాఖ అధికారి డా. ప్రకాష్ మాట్లాడుతూ శితకాలం లో పశువులు ఎదకు వస్తాయని, ఎదకు రానివాటికి గర్భకోశ వ్యాధి నీవరణ శికిత్స జరపాలి అన్నారు. గ్రామంలో నేర్వహించే ఉచిత పశు వైద్య శిబిరలను రైతులు సాధ్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి పశువైద్య అధికారి డా. అశోక్ ఆధ్వర్యంలో 35 గేదెలు 10 ఆవులకు గర్భకోశ చికిత్స నీర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి, పశువైద్య సిబంది ఖాలీక్, సంతోష్, రాజశేఖర్, గోపాలమిత్ర అనిల్ కుమార్, అంజిత్, ప్రేమాకుమార్, జిల్లా గోపాలమిత్ర సూపర్ వైజర్ నర్షయ్య, పాడి పశు పోషకులు మెక్కొండ రాంరెడ్డి, సూరతని మల్లరెడ్డి, కడతాల లక్ష్మినారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశయాలకు ప్రతీకగా బీజేపీ విజయం



కల్వకుర్తి ఫిబ్రవరి 13 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డులో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఇంచార్జి గంగాధర్ మాట్లాడుతూ..1వ వార్డు గెలుపుకోసం బీజేపీ నా పై నమ్మకంతో ఇంచార్జిగా నియమించిన నేపథ్యంలో పార్టీ అభ్యర్థి వరికుప్పల శ్రీరాములు ను ఘనవిజయం సాధించడం జరిగింది. ఈ విజయంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.పార్టీపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఓటరుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాత్రింబవళ్ళు శ్రమించి ప్రచారం నిర్వహించిన కార్యకర్తలు, నాయకులకు, అభిమానులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ విజయం కేవలం ఒక వ్యక్తి గెలుపు మాత్రమే కాకుండా, 1వ వార్డు ప్రజల అభివృద్ధి ఆకాంక్షల గెలుపు అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, ప్రతి కుటుంబానికి చేరువ కావడం లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## రాయికల్‌లో సత్తా చాటిన బీజేపీ

### - 12 వార్డుల్లో 5స్థానాలు కైవసం.



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 13:జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గట్టి ప్రదర్శన చేసింది. మొత్తం 12 వార్డుల్లో 5 స్థానాలను గెలుచుకుని ఆధిక్యం సాధించింది. బీఆర్ఎస్ 3, కాంగ్రెస్ 3 స్థానాల్లో విజయం సాధించగా, ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. 1వ వార్డులో తోపారపు ప్రశాంతి (బీజేపీ), 2వ వార్డులో కటకం రవి (బీఆర్ఎస్), 3వవార్డులో రాకేశ్‌నాయక్ (కాంగ్రెస్), 4వ వార్డులో తురగ సౌజన్య (బీఆర్ఎస్),5వ వార్డులో కునారపు మానస (బీజేపీ), 6వ వార్డులో వేముల మానిక (బీజేపీ), 7వ వార్డులో ఎలిగేటి లతిక (బీఆర్ఎస్), 8వ వార్డులో పల్లికొండ గంగాధర్ (కాంగ్రెస్), 9వ వార్డులో బత్తిని మహేశ్వరి (స్వతంత్ర),10వ వార్డులో మచ్చ గంగాలక్ష్మి (కాంగ్రెస్), 11వ వార్డులో పుర్రె శ్రీధర్ (బీజేపీ),12వ వార్డులో కల్లెడ ధర్మపురి (బీజేపీ) విజయం సాధించారు.పట్టణంలో బీజేపీకి లభించిన అధిక స్థానాలు స్థానిక రాజకీయాల్లో మార్పుకు నాంది పలికాయి.



## అల్లీపూరు అంగన్వాడి3 కేంద్రానికి కుర్చీలు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 13

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జగిత్యాల జిల్లా లోని రాయికల్ మండలం అల్లిపూర్3 అంగన్వాడీ కేంద్రానికి సి డి పి ఓ ఆధ్వర్యములో క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ పిల్లలకు 20 చిన్న కుర్చీలు, గర్భిణీ బాలింతలకు నాలుగు కుర్చీలు, పిల్లలకు జంబు కానలు రెండు స్పాన్సర్డ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారికీ తల్లులు, పిల్లలు అభినందనలు తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్, ఏరియా మేనేజర్ నరసింహ, సి డి పి ఓ మమత, సూపర్వైజర్ రాధా, అంగన్వాడి టీచర్ గంగు, తల్లులు, పిల్లలు, ఆయా పాల్గొన్నారు.

# ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పోస్టర్ మేకింగ్, క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ శ్రీమతి సరోజినీ నాయుడు మనకు స్వాతంత్రం రావడానికి పోరాటం చేసిన గొప్ప మహిళ అని అన్నారు. జాతివేరని, దేశం వేరని, నువ్వు వేరని, విడిగా ఉండకు నీకు జరిగితే దేశానికి జరిగినట్టే దేశం అనుభవించే బానిసత్వం నీవు అనుభవించవలసినదే అంటూ దేశమంతా తిరిగి దేశభక్తి నూరిపోసిన గొప్ప మహిళా అని అన్నారు. ఈమె మంచి రచనలు కూడా చేసింది. ఈమెకు కవిగా సాహిత్య కృషికి గాంధీజీ నైటింగేల్ ఆఫ్ ఇండియా గా గుర్తింపు పొందినది. ఆంగ్లంపై మక్కువ ఎక్కువగా ఉండడం వల్ల భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా తన ఆంగ్ల భాష ద్వారా వ్యాపింపజేసింది. ఈరోజు ఆమె జన్మదిన పురస్కరించుకుని దేశమంతా ఆంగ్లభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులైన మండలోజు రవీందర్, సామల్ల గంగాధర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, సత్యనారాయణ, గంగాజమున, అలీ రాజా, తిరుమల వనిత, పద్మజ, నాగరాజు, శ్రీకాంత్, యాస్మిన్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



**ఆలూరు, భూపతిపూర్ లో సరోజిని నాయుడు జయంతి**

మండలం లోని ఆలూరు భూపతిపూర్ గ్రామాలలో సరోజినీ నాయుడు జయంతి వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలసిన బి ఆర్ ఎస్ శ్రేణులు....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సైబరాబాద్ మునిసిపల్ తొలి కమిషనర్ జి సృజన ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, మహిళా నేతలు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి , కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లావుద్దీన్ పటేల్, చారి , లక్ష్మీ, కమల, రాము, షబ్బీర్ , ముఖీద్, కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించగలరని సైబరాబాద్ కమిషనర్ ని కోరిన మిద్దెల మల్లారెడ్డి అందుకు కమిషనర్ స్పందించి శేరిలింగంపల్లి సర్వతోముఖాభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీల నాయకుల సలహా సూచనలు పరిగణలోకి తీసుకుని అభివృద్ధికి అన్నీ విధాల సహకరిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా వారికి మిద్దెల మల్లారెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు.



## దేవరకొండ 9వ వార్డ్ కౌన్సిలర్ గా ముత్యాల చంద్రకళ



దేవరకొండ ఫిబ్రవరి 13 వార్త మిర్రర్::దేవరకొండ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ముత్యాల చంద్రకళ విజయం సాధించారు. ఈ సందర్భంగా ముత్యాల చంద్రకళ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కెసిఆర్ కేటీఆర్ ల ఆశీర్వాదంతో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ 9వ వార్డ్ కౌన్సిలర్ గా విజయం సాధించానని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న సంకల్పంతో వార్డ్ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా నిజాయితీ తో ప్రజాసేవ చేయాలనే ఆశయంతో 9వ వార్డు కౌన్సిలర్ గా మీ ముందుకు వచ్చానని ఆమె తెలిపారు. వార్డు ప్రజలు తనపై నమ్మకంతో మంచి విజయాన్ని అందించారని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కార దిశగా పనిచేస్తానని 9వ వార్డులో మౌలిక వసతుల వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లోనా గెలుపుకు కృషి చేసిన నా కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు వార్డు ప్రజలకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.



## దేవరకొండ 10వ వార్డు కౌన్సిలర్ గా గుద్దేటి మాధవి సత్యం గెలుపు

దేవరకొండ ఫిబ్రవరి 13 వార్త మిర్రర్::

దేవరకొండ మున్సిపాలిటీలోని 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గుద్దేటి మాధవి సత్యం ఈనెల 11వ తేదీన జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా పదవ వార్డ్ సభ్యురాలు గుద్దేటి మాధవి సత్యం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆళంపల్లి నరసింహ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకంతో పదవ వార్డ్ ప్రజలందరికీ ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని మున్సిపాలిటీలోనే పదవ వార్డును ఆదర్శ ప్రాయంగా తీర్చిదిద్దుతానని ఆమె తెలియజేసారు. వార్డులో అర్హులైన వారికి ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## దేవరకొండ 4వ వార్డు కౌన్సిలర్ గా మహమ్మద్ రైస్



దేవరకొండ ఫిబ్రవరి 13 వార్త మిర్రర్:

దేవరకొండ మున్సిపాలిటీలో 4వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మహమ్మద్ రైస్ విజయం సాధించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మహమ్మద్ రైస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వార్డులో రెండవసారి కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రకటించిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తనపై నమ్మకంతో మున్సిపాలిటీలోనే 478 ఓట్ల అఖండ మెజారిటీని అందించిన 4వ వార్డ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వార్డును అన్ని రంగాలలో మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని వార్డు ను దేవరకొండ మున్సిపాలిటీలోనే ఆదర్శవంతమైన వార్డుగా అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో వార్డులోని మౌలిక సదుపాయాలు ప్రజలకు అవసరమైన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని వారు తెలిపారు.

## దేవరకొండ 6వ వార్డు కౌన్సిలర్ గా ఎండి యూనుస్



దేవరకొండ ఫిబ్రవరి 13 వార్త మిర్రర్::::::

దేవరకొండ మున్సిపాలిటీలో ఈనెల 11వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 6వ వార్డు కౌన్సిలర్ గా ఎండి. యూనుస్ విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో 6వ వార్డులో పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు తన గెలుపుకు ప్రధాన పాత్ర పోషించిన ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తనపై నమ్మకంతో ఆరో వార్డు ప్రజలు గెలిపించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆరవ వార్డు ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో వార్డులోని త్రాగునీరూ సిసి రోడ్లు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను కూడా కేటాయిస్తానని వారు తెలిపారు. వార్డులో అవసరమైన వారికి ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు తనవంతు కృషిగా పని చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



## అంబీర్ చెరువు అభివృద్ధి కోసం సైబరాబాద్ కమిషనర్‌కు వినతిపత్రం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

ప్రగతి నగర్‌లో ఉన్న అంబీర్ చెరువు సమగ్ర అభివృద్ధి కోసం లేక్ వ్యూ కాలనీ, ఆదిత్య నగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నివాసులు కలిసి సైబరాబాద్ కమిషనర్ శ్రీమతి సృజన ఐఏఎస్ కి వినతిపత్రం సమర్పించారు.స్థానికులు వివరించిన సమస్యలను కమిషనర్ శ్రద్ధగా ఆలకించి, అంబీర్ చెరువు అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, చెరువును స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబశివరావు, లేక్ వ్యూ కాలనీ ప్రతినిధులు రామచంద్రరావు, శ్రీమతి ధనలక్ష్మి, గోవింద రాజు, ఆదిత్య నగర్ ప్రతినిధి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## అండర్-19 రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఎంపికైన లాలపేట్ శ్రీ దుర్గా స్కూల్ విద్యార్థిని బి. కీర్తనకు ఘన సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 13.... సికింద్రాబాద్ నియోజకవర్గం లాలాపేటకు చెందిన యువ క్రీడాకారిణి బి. కీర్తన అండర్-19 రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఎంపికై ప్రతిభ చాటుకుంది. తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున పంజాబ్--చండీగఢ్ జట్టుతో జరిగిన పోటీలో ఆమె అద్భుత ప్రదర్శన కనబరిచి "వాల్యూబుల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్"గా నిలిచింది.ప్రస్తుతం లాలాపేటలోని శ్రీ దుర్గ హైస్కూల్ 9వ తరగతి చదువుతున్న కీర్తన త్వరలో అండర్-23 జట్టుకు కూడా ఎంపిక కాబోతున్నట్లు సమాచారం. చిన్న వయస్సులోనే రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం కీర్తనను ఘనంగా సన్మానించింది. స్కూల్ కరస్పాండెంట్ ఎం. నరసింహారెడ్డి ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్‌లో రాణించాలని ఆకాంక్షించారు. తమ ప్రాంతానికి చెందిన క్రీడాకారిణి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ స్వరూపారాణి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరకొండ 7వ వార్డు కౌన్సిలర్ గా సాయి చంద్ర గౌడ్



దేవరకొండ ఫిబ్రవరి 13 వార్త మిర్రర్::దేవరకొండ మున్సిపాలిటీలో 7వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన హనుమంతు సాయి చంద్ర గౌడ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రకటించిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తనపై నమ్మకంతో మున్సిపాలిటీలోనే 631ఓట్ల అఖండ మెజారిటీని అందించిన 7వ వార్డ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వార్డును అన్ని రంగాలలో మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని వార్డు ను దేవరకొండ మున్సిపాలిటీలోనే ఆదర్శవంతమైన వార్డుగా అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో వార్డులోని మౌలిక సదుపాయాలు ప్రజలకు అవసరమైన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని వారు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో భారాసకు మంచి ఫలితాలు వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం..

### శేరిలింగంపల్లి భారాస సీనియర్ నేత ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మున్సిపల్ ఎన్నికల్లో భారాస మంచి ఫలితాలను సాధించిందని శేరిలింగంపల్లి యువ నేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. ఈ ఎన్నునికల ఫలితాలు భవిష్యత్ అంతా బి ఆర్ ఎస్ దేనని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కీ సంకేతాలు పంపారని అన్నారు. బారాస కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని కితాబిచ్చారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకున్నామన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి కాంగ్రెస్ పార్టీ కొన్ని చోట్ల గెలిచిందన్నారు. ఈ ఎన్నికల్లో గులాబీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని, కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేసిన కుట్రలను తట్టుకొని భారాస 750 పైగా వార్డుల్లో విజయం సాధించిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామన్న ఆయన.. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని అన్నారు. చాలాచోట్ల అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. డబ్బుతో గెలిచిన ఎన్నికలు ఎప్పటికి నిలబడవన్నారు. వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లోనూ గట్టి పోటీని ఇవ్వడమే కాకుండా అన్ని డివిజన్ లను గెలుచుకునేలా పోరాటం చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## ఓయూలో పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 13 :

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో నిర్వహించాల్సిన పీజీ (గ్రా+) మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి కార్యాలయం వెల్లడించింది. ముందుగా నిర్ణయించిన తేదీల ప్రకారం జరగాల్సిన ఈ పరీక్షలు ఇప్పుడు మార్చి 2026 మొదటి వారంలో ప్రారంభం కానున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.పరీక్షల పూర్తి మరియు వివరణాత్మక టైమ్‌టేబుల్‌ను త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తదుపరి ప్రకటనల కోసం విశ్వవిద్యాలయం అధికారిక సమాచారం గమనించాలని పరీక్షల నియంత్రణాధికారి ఉస్మానియా విశ్వవిద్యాలయం పేర్కొన్నారు.

## దేవరకొండ 5వ వార్డ్ కౌన్సిలర్ గా శ్రీ కన్య సేవ్య నేనావత్



దేవరకొండ ఫిబ్రవరి 13 వార్త మిర్రర్:::::

దేవరకొండ 5వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర్య అభ్యర్థిగా శ్రీ కన్య సేవ్య నేనావత్ విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన 9వ వార్డ్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న సంకల్పంతో వార్డ్ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా నిజాయితీ తో ప్రజాసేవ చేయాలనే ఆశయంతో 5వ వార్డు కౌన్సిలర్ గా మీ ముందుకు వచ్చానని వారు తెలిపారు. వార్డు ప్రజలు తనపై నమ్మకంతో మంచి విజయాన్ని అందించారని వారు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కార దిశగా పనిచేస్తానని 5వ వార్డులో మౌలిక వసతుల వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వారు పేర్కొన్నారు. ఎన్నికల్లోనా గెలుపుకు కృషి చేసిన నా కుటుంబ సభ్యులకు వార్డు ప్రజలకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

## భారతీయ ఇళ్లలో రూ.452 లక్షల కోట్ల బంగారం.. సంచలన నివేదిక!



భారతీయులకు బంగారం అంటే కేవలం ఆభరణం మాత్రమే కాదు, ఒక భారీ సెంటిమెంట్, ఆస్తి కూడా. భారత ప్రజల వద్ద టన్నులకొద్ది బంగారం ఉంది. ఇది దేశ వార్షిక జీడీపీని మించిపోయింది. బంగారం సాంప్రదాయ ఆస్తిగా, భద్రతా వలయంగా పరిగణిస్తారు..భారతదేశంలో బంగారం అనేది కేవలం ఒక లోహం కాదు, ఇది సంస్కృతి, సంప్రదాయం, ఆస్తి, ఆర్థిక భద్రతతో ముడిపడిన ఒక లోతైన సెంటిమెంట్. తరతరాలుగా భారతీయులు బంగారాన్ని కేవలం ఆభరణంగా కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఆదుకునే ఒక విలువైన ఆస్తిగా భావిస్తూ వచ్చారు. నిపుణులు అంచనా ప్రకారం, భారతీయ కుటుంబాల వద్ద దాదాపు 30 వేల టన్నుల బంగారం నిల్వ ఉంది. ప్రస్తుత అంతర్జాతీయ బంగారం ధరల ప్రకారం.. ఈ పసిడి విలువ సుమారు 5 ట్రిలియన్ డాలర్లుగా గుర్తించారు. ఇది భారతీయ కరెన్సీలో సుమారు 452 లక్షల కోట్లకు సమానం అని నిపుణుల నివేదికలు చెబుతున్నాయి.ఈ భారీ సంపద భారతదేశం ఒక సంవత్సరంలో ఆర్జించే మొత్తం ఆదాయాన్ని సైతం మించిపోవడం విశేషం. ఐఎంఎఫ్ వరల్డ్ ఎకనామిక్ అవుట్ లుక్ అక్టోబర్ 2025 నివేదిక ప్రకారం, 2025-26 సంవత్సరానికి భారతదేశ నామమాత్రపు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 4.125 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. జీడీపీ అనేది ఒక సంవత్సరంలో దేశం ఉత్పత్తి చేసే వస్తువులు, సేవల మొత్తం విలువను సూచిస్తుంది. కానీ భారతీయ ఇళ్లలో ఉన్న బంగారం అనేది తరతరాలుగా కూడబెట్టిన సంపద. బంగారం ధరలు పెరిగితే దీని విలువ పెరుగుతుంది, తగ్గితే తగ్గుతుంది. వాస్తవానికి, దేశంలో బంగారం నిల్వలు ఎక్కువ అయినప్పటికీ, భారతీయ కుటుంబాల చేతుల్లో ఉన్నంత పెద్ద మొత్తంలో బంగారం ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. ఇటీవలి ఏళ్లలో బంగారం ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఈ సంపద విలువ మరింత పెరిగింది. 2025 ఏడాదిలోనే బంగారం ధరలు దాదాపు 65 శాతానికి పెరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. డాలర్ మరియు ప్రభుత్వ బాండ్లపై నమ్మకం తగ్గిపోవడం, ప్రధాన దేశాల్లో ఆర్థిక ఒత్తిళ్లు, ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరగడం వంటి అనేక అంతర్జాతీయ కారణాలు ఈ పెరుగుదలకు దారితీశాయి.

## యూజీసి నూతన ఈక్విటీ నిబంధనలు వెంటనే అమలు చేయాలి: ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ కాగడాల ర్యాలి




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 13 ...యూజీసి ఇటీవల తీసుకొచ్చిన నూతన ఈక్వటి నిబంధనలను అన్ని విద్యాసంస్థలలో వెంటనే అమలు చేయాలని ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ ఓయూలో పెద్ద ఎత్తున కాగడాల ర్యాలి నిర్వహించింది.ఈ కార్యక్రమంలో జాతియ అధ్యక్షుడు కిరణ్ కుమార్,టిపిసిసి ఒబిసి సెల్ కన్వీనర్ కేతూరి వెంకటేష్,ఒబిసి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు ఆల్ల రామకృష్ణ ముఖ్య అతిథిలుగా పాల్గోన్నారు.జాతియ అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ నూతన ఈక్విటీ నిబంధనలపై సుప్రీంకోర్టు విధించిన స్టే ఎత్తివేసే విధంగా యూజీసి,కేంద్ర ప్రభుత్వం సరైనవ వాదనలు వినిపించాలని డిమాండ్ చేశారు.ఉన్నత విద్య సంస్థలలో బిసి,ఎస్సి,ఎస్టిలపై జరుగుతున్న కుల వివక్షతను అడ్డుకోవడం కోసం తీసుకొచ్చిన నిబంధనలను సుప్రీం కోర్టు అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని...వెంటనే స్టే ఎత్తివేసి అత్యున్నత న్యాయస్థానం గౌరవాన్ని కాపాడుకోవాలన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల మధు యాదవ్ మాట్లాడుతూ ఈ దేశంలోని అగ్రవర్ణాలు మండల్ కమీషన్ రిపోర్ట్ ఆధారంగా ఓబిసిలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న సమయంలో అల్లర్లు సృష్టించినట్టుగానే....ఇప్పుడు కూడ ఉద్దేశ పూర్వకంగా అల్లర్లు సృష్టించి కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు.ఎఐఓబిసిఎస్ఎ దశాబ్ద కాలంగా ఓబిసిలకు ఉన్నత విద్యాసంస్థలలో రక్షణ కల్పించాలని అనేకసార్లు డిమాండ్ చేసిందని....దానికి అనుకూలంగ ఇటీవల యూజీసి తీసుకొచ్చిన నిబంధనలలో ఓబిసిలను చేర్చారని తెలిపారు. ఓయూ ప్రెసిడెంట్ అరవింద్ మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు కుల వివక్ష ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకునప్పటికి అగ్రవర్ణాలు విద్యాసంస్థలలో వారి ఆధిపత్యపు ధోరణిని కొనసాగించడానికే కోర్టు ద్వార యూజీసి రెగ్యులేషన్లను అడ్డుకోవాలని చూస్తున్నాయన్నారు. యూజీసి నిబంధనలు అన్ని విద్యాసంస్థలలో వెంటనే అమలు చేసి ఈక్విటీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ,వైస్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్,ప్రశాంత్,ఓయూ వైస్ ప్రెసిడెంట్ సారిక ముదిరాజ్,జనరల్ సెక్రటరి సూర్య,సెక్రటరీ విజయ లక్ష్మీ, జాయంట్ సెక్రటరీ శివ యాదవ్,హంస నామా సైదులు,జార్జ్‌రెడ్డి పిడిఎస్‌యూ అధ్యక్షులు డా.నాగేశ్వర్ రావు,టిడిఎస్ఎఫ్ విజయ్ నాయకక్, విద్యార్థి నాయకులు అశ్వణ్, వికాస్ యాదవ్,జనరల్ సెక్రటరి సూర్య,ఒర్సు మహేష్, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ మున్సిపల్ చైర్మన్ గా పున్నా శైలజ వెంకటేశ్వర్లు

### ఎమ్మెల్యే బాలు నాయక్, డిసిసి అధ్యక్షులు ఉన్న కైలాష్ నేత కు కృతజ్ఞతలు

### ప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తా

### దేవరకొండ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా





దేవరకొండ ఫిబ్రవరి 13 వార్త మిర్రర్::దేవరకొండ మున్సిపాలిటీలో ఈనెల 11వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి 20వ వార్డు పున్న శైలజ వెంకటేశ్వర్లు ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించినందుకు ఎమ్మెల్యే బాలు నాయక్, జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాస నేత కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పట్టణాల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, దేవరకొండ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ అభివృద్ధి పథంలో దేవరకొండ పట్టణాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆమె స్పష్టం చేశారు. అంతేకాకుండా దేవరకొండ పట్టణంలో తనతో పాటు గెలిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## మహాశివరాత్రి సందర్భంగా వాసవి సత్రంలో ఘనంగా ఏర్పాట్లు




కీసర,వార్త మిర్రర్, ఫిబ్రవరి 13: కీసరగుట్ట శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు, యాత్రికులకు తగిన అన్నదాన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు సత్రం శాశ్వత అధ్యక్షులు చింత బాలయ్య, అధ్యక్షులు బెల్దే రమేష్ గుప్తాలు తెలిపారు.గత 20 సంవత్సరాలుగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నామని వారన్నారు. ఐదు రోజులపాటు కొనసాగే అన్నదాన కార్యక్రమంలో వేలాదిగా ఆర్యవైశ్యులు,లక్షలాదిమంది భక్తులు, యాత్రికులు,వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారని వారు వివరించారు.నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ లో గ్రానైట్ నిర్మాణం పూర్తయిన సందర్భంగా శుక్రవారం పూజా కార్యక్రమం నిర్వహించి,అమ్మవారి పీఠాన్ని ఏర్పాటు చేశారు. కాశి, అయోధ్య, పూరి జగన్నాథ్, నేపాల్ నుంచి విచ్చేసిన పలువురు సాధువులు శ్రీ వాసవి నిత్య అన్నదాన సత్రాన్ని సందర్శించారు. సాధువులు నిర్వాహకులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో శాశ్వత గౌరవ అధ్యక్షులు చింత బాలయ్య గుప్తా, అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా,ప్రధాన కార్యదర్శి రేబెల్లి శ్రీనివాస్ గుప్త,కోశాధికారి బచ్చు నగేష్ కుమార్ గుప్తా,అదనపు కార్యదర్శి చెన్న చక్రపాణి గుప్తా, ఉపాధ్యక్షులు పెర్మల్ అనిల్ గుప్త,బెజగం శ్రీనివాస్ గుప్తా, సముద్రాల హరినాథ్ గుప్తా, అయిత సత్యనారాయణ గుప్తా, కార్యదర్శి బల్లి శ్రీధర్ గుప్త, సభ్యులు పెద్ది మురళి గుప్త, తడక వెంకటేష్ గుప్తా, జూలకంటి అశోక్ గుప్తా, అమర బాలేష్ గుప్తా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో కట్టుదిట్టంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ

### లిజిల్లాలో రెండు బిఆర్ఎస్,ఒకటి కాంగ్రెస్. లిఅలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా.

### ఎల్లం పేట,మూడు చింతలపల్లిలో టిఆర్ఎస్ జండా.






మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్, ఫిబ్రవరి13 : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని అలియాబాద్,ఎల్లంపేట,మూడు చింతలపల్లి మున్సిపాలిటీలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలో ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మజీద్పూర్ లోని శ్రీ టి చైతన్య హై స్కూల్ లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన జగ్గంగూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటికి సంబంధించి బైబిల్ కాలేజీ లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ నిర్మల కాంతి వెస్లీ తో కలిసి జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు.రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్సును నిర్దేశిత కౌంటింగ్ హాల్కు తరలించారు.కౌంటింగ్ సూపర్వైజర్లు,అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల,ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు.అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బ్యాలెట్ లెక్కింపు నిర్వహించారు.ఆలియాబాదు మున్సిపాలిటిలో కాంగ్రెస్(8),బిఆర్ ఎస్ (7), బిజెపి (3),బిఎస్పి (1),స్వతంత్ర అభ్యర్థి ఒకరు, మూడుచింతల పల్లి మున్సిపాలిటిలో కాంగ్రెస్ (9), బిఆర్ఎస్ (14),బిజెపి (1),ఎల్లంపేట మున్సిపాలిటిలో కాంగ్రెస్ (8 ),బిఆర్ఎస్ (12), బిజెపి(4),అభ్యర్థులుగా గెలుపొందారు. వారందరికి సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ముగిసింది.

## కీసరగుట్టలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



కీసర,వార్త మిర్రర్, ఫిబ్రవరి 13 :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కీసరగుట్టలో ఐదు రోజులపాటు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు.జిల్లాలోని వివిధ పాఠశాల నుంచి పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు వివిధ క్రీడల్లో వారి వారి ప్రతిభను ప్రదర్శించనున్నారు. శుక్రవారం ఉదయం కీసరగుట్టలో క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడల ప్రారంభోత్సవంలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కబడ్డీ పోటీతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ తటాకం వెంకటేష్, కీసర ఎస్ హెచ్ ఓ ఆంజనేయులు, కీసర మాజీ ఉపసర్పంచ్ రాయల శ్రావణ్ కుమార్ గుప్తా, మాజీ ఎంపీటీసీలు తటాకం రమేష్ శర్మ,తటాకం నాగలింగం శర్మ, మచ్చని జంగయ్య యాదవ్, జూపల్లి సాయిలు, తటాకం అభిలాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.